**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 22.03.2017.**

# కేదారేశ్వర పేట మార్కెట్ యార్డులో జరిగిన హత్య కేసులో నిందితుడు అరెస్టు.

ది.13.03.2017న మధ్యాహ్నం 13.00 గంటల సమయంలో ఒక వ్యక్తి డయల్ 100కు ఫోన్ చేసి, కేదారేశ్వరపేట మార్కెట్ యార్డులో ఒక వ్యక్తి వేరొక ఇద్దర్ని కత్తితో పొడిచి చంపడానికి ప్రయత్నిస్తునట్లు చెప్పాడు. వెంటనే కంట్రోల్ రూం వారు సత్యనారాయణపురం పోలీసులను సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సత్యనారాయణపురం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ రక్తపు మడుగులో ఉన్న ఒక యువకుడిని మరియు ఒక మహిళను 108 ద్వారా ఆసుపత్రికి పంపడం జరిగింది. మార్గమధ్యలోనే యువకుడు ప్రాణాలను కోల్పోయాడు.

ఈ సంఘటనపై చుట్టుప్రక్కల వారిని విచారించి తదుపరి దర్యాప్తు నిమితం హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఈ దర్యాప్తులో భాగంగా నిందితుడు కేదారేశ్వర పేట మార్కెటు యార్డులో కూలిపనులు చేసుకునే గణప శివ (42) గా గుర్తించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే... బాధితురాలైన పూల పద్మ(40) న్యూ రాజరాజేశ్వరీ పేటలో ఉంటూ కేదారేశ్వర పేట మార్కెటు యార్డులో కూలిపనులు చేసుకుంటుంది. ఈమె భర్త సుమారు 20 సంవత్సరాల క్రితం వదిలేసినట్లు మరియు ఈమెకు ఒక కుమారుడు మరియు కుమార్తె ఉన్నరు. ఈమెకు గత కొంతకాలంగా అదేప్రాంతంలో పనిచేస్తున్న గణపశివతో అక్రమ సంబందం కొనసాగిస్తునట్లు, ఈ విషయం కుమారునికి తెలియడంతో పద్మ గణప శివను దూరంగా ఉంచుతుంది. అంతేకాకుండా వారు నిందితుడు అడిగిన సమయంలో డబ్బులు ఇవ్వడం లేదని మరియు పద్మ తనను దూరంగా ఉంచుతుందని, వీటన్నింటికి పద్మకుమారుడైన నరేంద్ర కారణం అని నిర్ధారించుకున్నాడు. వీరు ఇద్దరు అతను అడిగిన సమయంలో డబ్బులు ఇవ్వడం లేదని కోపంతో కక్ష్య పెంచుకుని వారిని చంపాలని నిర్ణయించుకున్నాడు.

అనుకున్నదే తడవుగా వారిని చంపడానికి కేదారేశ్వర పేట సమీపంలో కొబ్బరి బొండాలు అమ్ముకునే వారి వద్ద నుండి కత్తిని దొంగిలించాడు. తరువాత ది.13.03.2017న నరేంద్ర భోజనం తీసుకుని మార్కెట్‌కు వస్తున్నాడని తెలుసుకుని అక్కడయితే ఇద్దర్ని ఒకే సారి చంపేయచ్చు అన్న ఉద్ధేశంతో కేదారేశ్వరపేట మార్కెట్ యార్డులో ఉన్నాడు. సుమారు ఒంటిగంట ప్రాంతంలో నరేంద్ర భోజనం తీసుకుని వాళ్ళ అమ్మ వద్దకు రావడం గమనించిన గణప శివ తనతో తెచ్చుకున్న కత్తితో బండిమీద ఉన్న నరేంద్రను మెడపై నరికాడు. తరువాత పద్మను తలపై నరికాడు ఈ క్రమంలో చుట్టుప్రక్కల వారు రావడం గమనించి పారిపోయాడు. అక్కడ నుండి హత్యకు ఉపయోగించిన కత్తిని ఎవ్వరికి తెలియకుండా సాంబమూర్తిరోడ్డులోని చెట్లలో దాచి గుంటూరు పారిపోయాడు.

ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం గట్టినిఘాను ఏర్పాటు చేసిన సత్యనారాయణపురం పోలీసులు. వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు ఈ రోజు అనగా ది.22.03.2017న నిందితుడైన గణప శివను చిట్టినగర్ సమీపంలోని సొరంగం దగ్గర అదుపులోనికి తీసుకుని విచారించి హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

---xx---